కమనీయంగా ప్రతిష్టా వేడుకలు



గొర్రెపాడులో ప్రతిష్ఠించిన అభయాంజనేయస్వామి, బాలాంజనేయస్వామి గణపతి



గొర్రెపాడులోని యాగశాలలలో యంత్రాలకు పూజ చేస్తున్న అర్చకులు



ప్రతిష్టా వేడుకల్లో పాల్గొన్న హనిమిరెడ్డి



వేడుకలో పాల్గొన్న భక్తులు



అర్చకుల ఆశీస్సులు పొందుతున్న భక్తులు

- ప్రతిష్టా వేడుకల్లో పాల్గొన్న పానెం చిన హనిమి రెడ్డి

బల్లికురవ: మండలంలోని గొర్రెపాడులో అభయాంజనేయస్వామి, బాలాంజనేయ స్వామి, గణపతి విగ్రహాల వాయు ప్రతిష్టా మహోత్సవాలు బుధవారం కమనీయంగా నిర్వహించారు. గ్రామానికి తూర్పువైపు కొండకు ఉత్తర భాగంలో విగ్రహాల ఏర్పాటుకు సంబంధించి మందిరం నిర్మించారు. కడప జిల్లా బద్వేలుకు చెందిన ప్రతిష్టాచార్యులు ఓరుగంటి సీతారామశాస్త్రి, జె. శ్రీనివాసమూర్తి బృందంచే సోమవారం యాగశాల ప్రవేశంతో వేడుకలకు అంకురార్పణ చేశారు. హోమాలు విగ్రహాలను జలాధి, ధాన్యాధి వాసం తదుపరి బుధవారం గత్తన్యాసం, బీజన్యాసం రత్నన్యాసం 8.14 గంటలకు యంత్రస్థాపన, కళాన్యాసం, కుంభాభిషేకం, పూర్ణాహుతి, ప్రత్యేక అలంకరణ చేపట్టారు. వేడుకల్లో భాగంగా సుమారు 10 వేలమందికి అన్న సంతర్పణ చేశారు. గ్రామంతోపాటు పరిసర గ్రామాలు ప్రకాశం, పల్నాడు, బాపట్ల జిల్లాలనుంచి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

ఆంజనేయుని ఆశీస్సులు ఉండాలి

అభయాంజనేయ స్వామి, బాలాంజనేయస్వామి గణపతి ఆశీస్సులు ప్రతి ఒక్కరిపై ఉండాలని అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి అన్నారు. ప్రతిష్టా వేడుకల్లో పాల్గొని స్వామి వార్లను దర్శించుకున్నారు. అర్చకులు ఆశీస్సులు అందజేశారు. గ్రామం, రాష్ట్ర పాడి పంటతో సుభిక్షంగా ఉండాలని స్వామివార్లకు ప్రార్థించారు.

ఆర్యవైశ్యులకు అండగా ఉంటా



ఆత్మీయ సమావేశంలో మాట్లాడుతున్న వెంకటేష్

వేటపాలెం: ఆర్యవైశ్యులకు అండగా ఉంటానని చీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కరణం వెంకటేష్ పేర్కొన్నారు. స్థానిక వాసవీ కన్యకా పరమేశ్వరి అమ్మవారి దేవస్థానంలో ఆర్యవైశ్యులు ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమంలో మాట్లాడారు. నాలుగు సంవత్సరాలుగా చీరాల నియోజవర్గంలో ప్రశాంత వాతావరణం నెలకొందని గుర్తుచేశారు. ఇదే విధంగా మరో ఐదేళ్లు ప్రశాంతంగా ఉండేందుకు తనకు సహకారం అందించాలని కోరారు. అనంతరం ఆర్యవైశ్య నాయకులు శాలువాలు, జీడిపప్పు దండతో ఘనంగా సన్మానించారు. ప్రత్తి ముత్తుకుమరన్, వల్లంపట్ల మురళీకృష్ణ మూర్తి, చుండూరి వెంకట రమణారావు, ఊటుకూరి కోటి స్వామి గుప్తా, ఆత్మకూరి సురేష్, కోడూరి రామకృష్ణ, కొత్త శ్రీనివాసరావు, ఎనిశెట్టి దివాకర్, భార్గవి, చుండూరి గాయత్రి, ఎస్. కృష్ణమోహన్, ప్రత్తి పార్ధ సారధి, దోగుపర్తి బాలకృష్ణ, చీదెళ్ల సురేష్, పొన్నూరి రమేష్, పాల్గొన్నారు.

దేశాయిపేటలో..

దేశాయిపేట పంచాయతీ ఐటీఐ కాలనీలో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. రాబోవు ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. ప్రసాద్, అనిల్, సతీష్, మెల్కి మహేష్, సాగర్, రమణయ్య, రవి, బుల్లి నాగేంద్ర, శ్రీను, భాస్కర్, అశోక్, శంకర్, సురేంద్ర, శ్యామ్, రంగారావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి చర్యలు



యడం బాలాజీని కలిసిన నూతలపాడు ముస్లింలు

చినగంజాం: నియోజకవర్గంలో ముస్లింలు వారి కుటుంబాలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి సత్వరం చర్యలు తీసుకొని పరిష్కరిస్తానని పర్చూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ అభ్యర్థి యడం బాలాజీ అన్నారు. బుధవారం వైఎస్సార్ సీపీ కార్యాలయంలో ఆయనను కలిసేందుకు వచ్చిన ముస్లిం కుటుంబాలను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. సామజికంగా, మతపరంగా వారు సమస్యలను పరిష్కరించేందుకు తాను చర్యలు తీసుకుంటానన్నారు. నూతలపాడులో మసీదు మరమ్మతులకు చర్యలు తీసుకుంటానని హామీ ఇచ్చారు. వారు శాలువా కప్పి సత్కరించారు. కార్యక్రమంలో ఆర్ఎంపీ షేక్ నజీర్ బాషా, షేక్ బాజీ వలి (స్వర్ణ), మెకానిక్ బాజీ వలి, బాజీ, షేక్ రఫి, షేక్ ఫరిసా తదితరులు పాల్గొన్నారు,

సీఎం జగన్‌ను కలిసిన గడ్డం సోదరులు



ముఖ్యమంత్రిని కలిసిన గడ్డం సోదరులు

సంతమాగులూరు (అద్దంకి రూరల్): ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డిని సంతమాగులూరు మండలంలోని దివంగత గ్రామ సర్పంచ్ గడ్డం వెంకట రెడ్డి (లిక్కు)కుమారులు గడ్డం సుబ్బారెడ్డి, నరసింహా రెడ్డి.. పార్టీ రీజనల్ కోర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, అద్దంకి వైఎస్సార్‌సీపీ అభ్యర్థి పానెం హనిమిరెడ్డితో కలిసివెళ్లి మంగళవారం సీఎం జగన్‌మోహన్‌రెడ్డిని ఆయన నివాసంలో సోమవారం రాత్రి కలిశారు. బోకే అందజేసి శుభాంక్షలు తెలిపారు. ఇరువురిని ముఖ్యమంత్రి ఆప్యాయంగా పలకరించారు. సంతమాగులూరు మండలంలో వైఎస్సార్ సీపీకి పూర్వ వైభవం తీసుకు రావాలన్నారు. వీరితో సంతమాగులూరు నియోజకవర్గ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి సోదరుడు మండల పార్టీ కన్వీనర్ కైపు మహేష్‌రెడ్డి ఉన్నారు.

ఎన్నికల ప్రచారం నేడు

బల్లికురవ: మండలంలోని మల్లాయపాలెం, సోమవరప్పాడు, వి. కొప్పరపాడు గ్రామాల్లో గురువారం అద్దంకి వైఎస్సార్ సీపీ అసెంబ్లీ అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డి ఎన్నికల ప్రచారానికి శ్రీకారం చుడుతున్నట్లు మండల కన్వీనర్ ముద్దపాటి శంకర్ బుధవారం తెలిపారు. ఉదయం 8 గంటలకు మల్లాయపాలెం, సాయంత్రం 6 గంటలకు సోమవరప్పాడు, రాత్రి కొప్పరపాడుల పాల్గొంటారన్నారు.

అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకే ఎన్నికలు

చీరాల రూరల్: చీరాల బార్ అసోసియేషన్‌కు జరగనున్న ఎన్నికలకు సంబంధించి బుధవారం నామినేషన్ల ఉపసంహరణ ప్రక్రియ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల అధికారి కరేటి రవికుమార్ రెడ్డి మాట్లాడారు. ఈనెల 30న నిర్వహించన్ను బార్ అసోసియేషన్ ఎన్నికలకు సంబంధిచి 25వ తేదీన అభ్యర్థుల నుంచి నామినేషన్ పత్రాలు స్వీకరించినట్లు చెప్పారు.
ర

ఎమ్మార్పీ కంటే అదనంగా విక్రయిస్తే చర్యలు

చీరాల టౌన్: ఎమ్మార్పీ కంటే అదనంగా వస్తువులను అమ్మకాలు చేస్తే చట్ట ప్రకారం చర్యలు తప్పవని తూనికలు, కొలతల శాఖ అధికారి కె.నాగేశ్వరరావు హెచ్చరించారు. బుధవారం మండలంలోని పలు గ్రామాల్లో వ్యాపారుల కాటాలను తనిఖీ చేయడంతో కిరాణా దుకాణాలు, కూల్‌డ్రింక్ షాపులను తనిఖీ చేశారు. ఈసందర్భంగా తూనికలు, కొలతలశాఖ అధికారి నాగేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి వ్యాపార దుకాణంలోని కాటాలను ఏడాదికి ఒక్కసారి రెన్యువల్ చేయించుకోవాలన్నారు. కాటా తూకంలో అవకతవకలు లేకుండా వ్యాపారం చేయాలన్నారు. అక్రమాలకు పాల్పడి వస్తువులను అధిక ధరకు విక్రయిస్తే చర్యలు తప్పవన్నారు. చీరాల డివిజన్ పరిధిలోని 13 మండలాల్లో ఈ ఏడాది ఏప్రిల్ 1 నుంచి మార్చి 31 వరకు చికెన్ దుకాణాలు, కూల్‌డ్రింక్ షాపులు, ఫెర్టిలైజర్ షాపులు, ఎండు చేపలు అమ్మకాలు చేసే దుకాణాలు, పలు దుకాణాలపై 456 కేసులు నమోదు చేసి రూ.14.3లక్షలు జరిమానా విధించామన్నారు. ప్రతి వ్యాపారి తూకాల్లో తేడాలు లేకుండా చూసుకోవాలని అక్రమాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అనంతరం ప్రజలకు అవగాహన కల్పించారు.

వైఎస్సార్ సీపీదే విజయం



తమ సంఘీభావం తెలుపుతున్న దివ్యాంగులు

అద్దంకి: తామంతా వైఎస్సార్‌సీపీ వెంటే ఉంటామని బాపట్ల జిల్లా దివ్యాంగుల విభాగం అధ్యక్షుడు చల్లా రామయ్య చెప్పారు. ఆయన బుధవారం వైఎస్సార్ సీపీ అద్దంకి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పానెం చిన హనిమిరెడ్డిని మర్యాద పూర్వకగా కలిసి తమ మద్దతు తెలియజేశారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డిని శాలువాతో సత్కరించి సంఘీభావం తెలియజేశారు. ఈ సందర్భంగా హనిమిరెడ్డి మాట్లాడుతూ రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ ప్రభంజనం సృష్టించడం ఖాయమన్నారు. అందుకు జనమతా సిద్ధంగా ఉన్నారని చెప్పారు. ప్రజా రంజక పాలన అందించిన పాలకుడిని ఎవరూ వదులుకోరన్నారు. తమ నాయకుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చెప్పిన వన్నీ చేసి చూపారన్నారు. చరిత్రలో ఇంత వరకు మేనిఫెస్టోలో పెట్టి నూటికి 98 శాతంకు పైగా హామీలు అమలు చేసిన పాలకులు ఎవరూ లేరన్నారు. ఆ ఘనత సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డికి, వైఎస్సార్ సీపీ ప్రభుత్వానికి దక్కుతుందన్నారు. ఆయన్ను మరలా సీఎంను చేసుకోవాల్సిన అవసరం రాష్ట్రానికి ఉందని చెప్పారు. అద్దంకిలో ఈసారి వైఎస్సార్ సీపీ చరిత్ర సృష్టించబోతోందన్నారు. అత్యధిక మెజారిటీతో తాను గెలవడం ఖాయమన్నారు. నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సిద్ధంగా ఉన్నారని చెప్పారు. కార్యక్రమంలో దివ్యాంగులు పాల్గొన్నారు.

ఉపకరణాల అందజేత

పర్చూరు (చినగంజాం): దివ్యాంగులకు అవసరమైన ఉపకరణాలు అందజేసే కార్యక్రమం పర్చూరు భవిత కేంద్రంలో బుధవారం నిర్వహించారు. కారంచేడు, మార్టూరు, యద్దనపూడి, ఇంకొల్లు మండలాలకు సంబంధించి ప్రత్యేక అవసరాలు కలిగిన పిల్లలకు అవసరమైన ఉపకరణాలు అందజేసేందుకు పరీక్షలు నిర్వహించారు. జిల్లా ఐఈ కో ఆర్డినేటర్ జ్యోత్స్న, అద్యయుత ఆధ్వర్యంలో ఐదు మండలాల ఐఈఆర్టీలు, ఫిజియో థెరపిస్టులు పాల్గొన్నారు.

పోలీసుల కవాతు

యద్దనపూడి: సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ప్రజలకు మేమున్నామని భరోసా ఇచ్చేందుకు పోలీసులు కవాతు నిర్వహించారు. మండల కేంద్రమైన యద్దనపూడిలో కేంద్ర బలగాలతో పోలీసు కవాతు నిర్వహించారు. ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోవచ్చని ప్రజాస్వామ్య విరుద్ధంగా వ్యవహరించేవారికి తగిన చర్యలు తప్పవని సందేశం ఇచ్చేందుకు కవాతు నిర్వహిస్తున్నట్లు సీఐ సీహెచ్. సీతారామయ్య తెలిపారు. ఎస్సై జీవీ చౌదరి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

సుబ్బారావుసేవలు మరువలేనివి

చినగంజాం: ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గత 50 ఏళ్లుగా వాచ్‌మన్‌గా కోలా సుబ్బారావు చేసిన సేవలు మరువలేమని అటువంటి వ్యక్తి మరణం తీరని లోటు అని వైద్యాధికారులు ఎస్. విజయభాస్కర్, పి. సాయిశ్రీ చరణ్ అన్నారు. బుధవారం వాచ్‌మన్ కోలా సుబ్బారావు స్వగృహానికి వెళ్ళి ఆయనకు నివాళులర్పించారు. సుబ్బారావు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులర్పించిన అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఆ కుటుంబానికి రూ. 25 వేల సాయమందించారు. వైద్యులు బి. నాగేంద్రం, వై. భవానీ, పీహెచ్‌ఎన్, స్టాఫ్ నర్స్, ఫార్మసిస్ట్ ల్యాబ్ టెక్నీషియన్ కె. శాంసుందర్ బాబు, సీహెచ్‌ఓ ఝాన్సీ రాణి, పీహెచ్‌ఎన్ ఎస్. బేబీ, సూపర్‌వైజర్ చిరంజీవి పాల్గొన్నారు.

మెరిట్ స్కాలర్‌షిప్ జాబితా విడుదల

జె.పంగులూరు: విద్యున్నతి ఫౌండేషన్ ద్వారా మెరిట్ స్కాలర్‌షిప్ జాబితాను ఫౌండేషన్ డైరెక్టర్ ధూళిపాళ్ల వీర నారాయణ బుధవారం విడుదల చేశారు. జాగర్లమూడివారిపాలెం, ముప్పవరం గ్రామాల మాజీ సర్పంచ్ దూళిపాళ్ల వెంకటేశ్వర్లు, గంగవరం గ్రామానికి చెందిన విశ్రాంత ప్రధానోపాధ్యాయుడు బొడెంపూడి రామమూర్తి జ్ఞాపకార్థం ఈ ఫౌండేషన్ ఏర్పాటు చేసి 15 మంది విద్యార్థులకు టాలెంట్ టెస్ట్ ద్వారా ఎంపిక చేసి, వారికి ఇంటర్మీడియెట్ రెండు సంవత్సరాలు సంబంధించి ఏడాదికి రూ. 10 వేలు చొప్పున ఒక్కో విద్యార్థికి రూ. 20 వేలు అందిస్తున్నారు. గత ఫిబ్రవరి 11న అద్దంకి, పంగులూరు, ఇంకొల్లు మండలాల్లో 10 వ తరగతి విద్యార్థులకు ప్రత్యేక పరీక్ష నిర్వహించారు. వీరికి 2024 నుంచి 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఇంటర్మీడియెట్ చదువుకోవటానికి ఆర్థిక సహాయం అందజేయనున్నట్లు వీరనారాయణ తెలిపారు. ప్రకాశం గవర్నమెంట్ బాలికల హైస్కూల్ అద్దంకి జెడ్పీ హైస్కూల్, బూదవాడ, చందలూరు, పంగులూరు, గంగవరం హైస్కూల్ నుంచి 15 మంది విద్యార్థులు ఎంపికైనట్లు తెలిపారు. అద్దంకి మండలం నుంచి ఎస్. సాయి చరిష్మా, ఎస్పీ జి. గర్ల్ హైస్కూల్ ఇంకొల్లు నుంచి భూమిశెట్టి గౌతమి, ఏఆర్ హైస్కూల్ దుద్దుకూరు, పంగులూరు మండలంలోని బూదవాడ నుంచి షేక్ గౌస్ బాషాలు మొదటి స్థానంలో నిలిచినట్లు తెలిపారు. విజేతలకు ఫౌండేషన్ సభ్యులు అభినందనలు తెలియజేశారు.

నేడు పాండురంగస్వామి ఆలయ వార్షికోత్సవం

మార్టూరు: మండల కేంద్రం మార్టూరులోని శ్రీ రుక్మాబాయి సమేత పాండురంగ శ్రీ ప్రసన్నాంజనేయ స్వామి ఆలయ 9వ వార్షికోత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక బలరాం కాలనీలోని ఆలయంలో ఉదయం 7 గంటలకు విష్వక్సేన పూజ, 8 గంటలకు అగ్ని ప్రతిష్ఠ, 9 గంటలకు స్వామి వారి అలంకరణ, విశేష పూజ, 12 గంటలకు శాంతి కళ్యాణం అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించనున్నట్లు వారు తెలిపారు. భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలి

పర్చూరు (చినగంజాం): ఎన్నికల నిర్వహణలో పోలింగ్ అధికారులు అప్రమత్తంగా ఉండాలని పర్చూరు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, రెవెన్యూ డివిజన్ అధికారి జి. రవీందర్ అన్నారు. బుధవారం ఆయన అధ్యక్షతన పర్చూరు నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ నిర్వహణలో ఉండే పోలింగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు శిక్షణ ఇచ్చే మాస్టర్ ట్రైనర్స్‌కు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈవీఎం, వీవీపీటీ, వీయూ, బీయూల పనివిధానం, పోలింగ్ సందర్భంగా తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి శిక్షణ కార్యక్రమం పర్చూరు వైఆర్ హైస్కూల్ ఎదురుగా గల క్రీడా వికాస కేంద్రంలో నియోజకవర్గ మాస్టర్ ట్రైనర్, చినగంజాం తహసీల్దార్ జీవీఎస్ ఫణీంద్ర బాబు నిర్వహించారు. ఈవీఎంల పనివిధానంలో ఎలాంటి అవాంతరాలు లేకుండా నిర్వహించడం, ముందు రోజే పోలింగ్ నిర్వహణ సిబ్బంది పోలింగ్ కేంద్రానికి వెళ్తారని తెలియజేశారు. నియోజకవర్గంలో నియమించే పోలీంగ్ అధికారులు, అసిస్టెంట్ పోలింగ్ అధికారులకు మాస్టర్ ట్రైనర్స్ తగు శిక్షణ ఇస్తారని అందుకు అనుగుణంగా తయారు కావాలని కోరారు. ఏఈఆర్‌ఓలు, పర్చూరు తహసీల్దార్ సీహెచ్ సుబ్బయ్య, యద్దనపూడి తహసీల్దార్ కె. నాగరాజు, చినగంజాం తహసీల్దార్ జీవీఎస్ ఫణీంధ్ర బాబు పాల్గొని శిక్షణ ఇచ్చారు.

వాహనాల తనిఖీ

ఇంకొల్లు (చినగంజాం): ఎన్నికల నేపథ్యంలో పోలీసులు బుధవారం ఇంకొల్లులో వాహనాలను తనిఖీ చేశారు. సినిమా హాలు సెంటర్‌లో అక్రమంగా నగదు, మద్యం వంటివి తరలించకుండా చర్యలు తీసుకుంటున్నారు.

రూ. 2.63 నగదు స్వాధీనం

చినగంజాం: ఎన్నికల నేపథ్యంలో చినగంజాం జాతీయ రహదారిపై పోలీసులు ఏర్పాటు చేసిన జిల్లా చెక్ పోస్టు వద్ద బుధవారం రూ 2.63 లక్షలు నగదు పట్టుబడ్డాయి. ఎస్ఐ ఎం. శ్రీనివాసరావు కందుకూరు నుంచి చీరాలకు వస్తువులు కొనుగోలు విషయమై ఓ కారులో డ్రైవర్‌తో కలిపి నలుగురు వ్యక్తులు పయనిస్తున్న వాహనాన్ని ఆపారు. చూడగా రూ. 2,63,600 నగదు లభించాయి. పోలీసులు వాటిని సీజ్ చేసి ట్రెజరీకి జమ చేయడంతో పాటు జిల్లా గ్రీవెన్స్ సెల్ కమిటీకి ఫిర్యాదు చేశారు.